

ప్రాచీన భారతదేశ చరిత్ర

సూర్య www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 6 ఆగస్టు 2025 పేజీలు 8




# 10,277 క్లరికల్ పోస్టులు..!

పాలిటీ ★ కరెంట్ అఫైర్స్ ★ విద్యా ఉద్యోగ సమాచారం




ఎకానమి

ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్

స్కాన్ చేయండి



రీజనింగ్



జాగ్రఫీ

APPSC,TGPSC JL/DL/Group 2 Exams Special

# ప్రాచీన భారతదేశ చరిత్ర

## ఆర్యులు - షోడశ మహా జనపధాలు



**బుద్ధుని కాలంలో ఏ నదీజలాల కోసం శాక్యులు, కోలీయుల మధ్య వివాదం జరిగింది?**

**1. 'ఆంత్రజిఖేర' అంటే ఏమిటి?**
1. రాతిగొడ్డళ్ళు దొరికాయి
2. కంచుకత్తులు దొరికాయి
3. బూడిదరంగు కుండలు దొరికాయి
4. నీలంరంగు కుండలు దొరికాయి.

**2. భోగజ్‌కోయి శాసనంలో ప్రస్థావన లేని దేవుడు ఎవరు?**
1. అగ్ని 2. ఇంద్ర 3. వరుణ 4. రుద్ర

**3. దశరాజుగణ యుద్ధంలో విశ్వామిత్రుడు దారికోసం రెండుగా చీల్చిన నది ఏది?**
1. వితస్థ 2. ఐరావతి
3. విపాశ 4. చంద్రభాగ

**4. బ్రహ్మోవర్తనం అనగా ఏమిటి?**
1. ఆర్యుల పశ్చిక బీళ్ళ ప్రాంతం
2. ఆర్యుల వ్యవసాయ క్షేత్రం
3. ఆర్యులు తొలి నివాస భూమి
4. ఆర్యులు మలి నివాస భూమి

**5. లోథాల్ త్రవ్వకాలలో ఇది బయల్పడలేదు?**
1. ఏనుగు దంతాలు 2. తూనికరాళ్ళు
3. ఒంటె అవశేషాలు 4. చెక్కనాగళ్ళు

**6. సింధూ నాగరికతకు ఒక కేంద్రమయిన కాళీ బంగన్‌లో 1961-1968ల మధ్య త్రవ్వకాలు జరిపినది?**
1. బి.ఎఫ్. డేల్స్ 2. ఎం.ఎస్. వాట్స్ 3. బి.కె. థాపే 4. నార్మన్ బ్రౌన్

**7. సింధూ నగర నిర్మాణంలో ఎగువ పట్టణం - దిగువ పట్టణం సాధారణ లక్షణం. అయితే ఎగువ, మధ్య, దిగువ పేరిట మూడు రకాల పట్టణ విభజన జరిగిన ఒకే ఒక సింధూ నాగరికతా ప్రాంతం ఏది?**
1. సర్కొటాడా (గుజరాత్) 2. అమ్రి (పాకిస్తాన్)
3. సుక్తాంజర్ (బెలూచిస్తాన్)
4. ధోలివిరా (గుజరాత్)

**8. ప్రపంచ ప్రాచీన నాగరికతలలో ఇంతవరకూ 'లిపి' కనుగొనబడని నాగరికత సింధూ. అయితే మొదటిసారిగా ఈ లిపిని కుడి నుండి ఎడమకు చదివి, తమిళ భాషలో అనువదించినది ఎవరు?**
1. మహదేవన్
2. కృష్ణమూర్తి ఎం.వి.ఎస్.
3. సుధాంశుకుమార్ 4. హీరాస్

**9. సంజయవేల పుట్టిపుత్త ఏ మతానికి చెందిన వాడు?**
1. జడభౌతిక వాదం 2. అనిశ్చితి వాది
3. చార్వాకం 4. అజీవకం

**10. కశ్యస మాతంగుడు ఏ మతాన్ని 61-67 (ఎ.డి) సం.ల మధ్య చైనాకు తీసుకెళ్ళాడు?**
1. హీనయానం 2. మహాయానం
3. దిగంబరత్వం 4. ధేరవాదం

**11. ఏ జైన తీర్థాంకరుడిని భాగవతా పురాణం నారాయణుడితో పోల్చినది?**
1. పార్శ్వనాద 2. అరిష్టనేమి
3. రిషభనాథుడు 4. విమలనాథుడు

**12. ఈ క్రింది వారిలో 25వ జైన మత తీర్థాంకరుడు ఎవరు?**
1. నేమినాథుడు 2. కుంతనాథుడు
3. ఆర్యనాథుడు 4. విమలనాథుడు

**13. భారతదేశ చరిత్రలో జైనమతాన్ని మొట్ట మొదటిగా స్వీకరించిన రాజెవరు?**
1. కోసల-ప్రసేనజిత్తుడు
2. అవంతి-ప్రద్యోదనుడు
3. జరాసంధుడు - మగధ
4. కైవర్తన్ - వైశాలి

**14. దేవార్థి క్షమాశర్మణ ఏ మతానికి చెందినవాడు?**
1. జైనమతం 2. బౌద్ధమతం
3. చార్వాకం 4. ఆదిభౌతికవాదం

**15. గౌతమబుద్ధుని తల్లి మహామాయదేవి 'కోలీయ' వంశానికి చెందిన మహిళ కాగా కోలీయుల రాజధాని ఏది?**
1. మిధిల 2. అలగప్ప
3. రామగ్రామం 4. రేనపుత్ర

**16. బుద్ధుడి రాజ్యమైన 'శాక్య' కపిలవస్తు ఏ రాజ్యానికి సామంత రాజ్యంగా ఉండేది?**
1. కోసల 2. మగధ
3. కాశీ 4. కురు

**17. బుద్ధుని కాలంలో ఏ నదీజలాల కోసం శాక్యులు కోలీయుల మధ్య వివాదం జరిగింది?**
1. నిరంజన 2. రుజుపాలిక
3. రోహిణి 4. పరుషిని

**18. సిద్ధార్థుడికి 35న ఏటా ఉరువేలా అరణ్యాలలోని 'బుద్ధగయ' వద్ద జ్ఞానోదయమయింది. దీనిని బౌద్ధమత పరిభాషలో ఏమని పిలుస్తారు?**
1. కైవల్యం 2. నిర్మాణం
3. సంభోది 4. ధర్మచక్రపరివర్తనం

**19. ఏ నదీ తీరాన సిద్ధార్థునికి జ్ఞానోదయం అయింది?**
1. కాకుస్థనదీ 2. ఫల్గుణీనది
3. చంద్రభాగ 4. చంద్రవంక

**20. ఆరు సంవత్సరాల కఠోర తపస్సు చేసి ముప్పై ఐదవ ఏట బుద్ధుడు సంపూర్ణ పరిజ్ఞానం ఏ వృక్షం క్రింద పొందాడు?**
1. బోధివృక్షం 2. అజపాలవృక్షం
3. ముచలింద వృక్షం 4. రాజయతన వృక్షం

**21. బౌద్ధంలో ఒక శాఖ అయిన వజ్రయానం వ్యాప్తి చెంది ఉన్న దేశం ఏది?**
1. చైనా 2. జపాన్
3. టిబెట్ 4. బర్మా

**22. గౌతమబుద్ధుని జీవితం - జాతక కథల గురించి తెలిపే సాహిత్యం ఏది?**
1. వినయ పీఠకం 2. సుత్త పీఠకం
3. కుదనికాయ 4. అభిదమ్మ పీఠకం

**23. రాజగృహంలో గౌతమబుద్ధునిచే మార్చబడిన చండాలుడు ఎవరు?**
1. సునీత 2. ఉపాలి
3. స్వపాక 4. సుప్ర బుద్ధుడు

**24. ఈ క్రింది వానిలో పదహారు మహాజన పదాలలో లేనిది ఏది?**
1. పాంచాల 2. కాంభోజ
3. అవంతి 4. వైశాలి

**25. బింబిసారుడు ఏ రాజ్యపు రాకుమార్తెను వివాహమాడి కాశీని కట్నం కింద పొందాడు?**
1. లిచ్ఛవీ చేతకుడి కుమార్తె చెల్లన
2. మద్ర (పంజాబ్) దేశానికి చెందిన ఖేమ
3. కోసల రాజకుమార్తె కోసలదేవి
4. విదేహ రాణి వాసవీ

**26. భారతదేశంలో మొట్టమొదటి ప్రాచీన పట్టణం పాటలీపుత్రం (పాట్నా) నిర్మాణ శిల్పులు ఎవరు?**
1. సువిధ-వస్సకార
2. జీవక-ఇనిరుద్ధ 3. గవిష్టున్-పండుగతి
4. కైవర్తన్-కాళి

**27. నక్ష-ఇ-రుస్తుం శాసనం భారతదేశం ఎవరి పాలన గురించి తెలుపుతుంది?**
1. గ్రీకులు 2. పర్షియన్లు
3. శకులు 4. క్షాత్రవులు

**28. తఖ్త్-ఇ-బాహీ శాసనం ఏ విదేశీ చక్రవర్తి చరిత్రను తెలియజేస్తుంది?**
1. మీనాండర్ 2. డెయత్రియస్
3. గండోఫర్నిస్ 4. మౌజ్

**29. పర్షియన్ల రాజు డెరియస్‌కి గ్రీకు అలెగ్జాండర్‌కు మధ్య 330 బి.సి.లో జరిగిన అరబేలా లేదా ఇజస్ యుద్ధంలో ఓడిన డెరియస్, తన కుమార్తెను అలెగ్జాండర్‌కి ఇచ్చి పెండ్లి జరిపాడు. ఆమె పేరేది?**
1. స్కోఫిరా 2. స్టాటిరా
3. హెలెన్ 4. హెరిమోడెస్

**30. 327 బిసిలో అలెగ్జాండర్ భారత దండయాత్రను ఎదిరించి ప్రయత్నించిన రాణి ఎవరు?**
1. మశకావతి 2. చారుమతి
3. సుప్రీతి 4. సుజాత

**31. గ్రీకుల రచనల్లో 'పోసానిసిస్' గా పిలువబడిన పర్వతాలేవి?**
1. వింధ్యా పర్వతాలు 2. మహేంద్రగిరి
3. హిమాలయాలు 4. ఆరావళీ పర్వతాలు

**32. సి-14 కార్బన్ మెథడ్‌ను కనుగొన్నది?**
1. లిబ్బి 2. థాంసన్
3. లీచి 4. మోర్గాన్

**33. జీవమే లేని యుగాన్ని ఇలా పిలిచారు?**
1. ప్రోటెరోజోయిక్ 2. అజోజోయిక్
3. పాలియోజోయిక్ 4. కనోజోయిక్

**34. భారతదేశంలో వ్యవసాయాన్ని ఆరంభించిన జాతి ఏది?**
1. ఆస్ట్రలాయిడ్ 2. మంగోలాయిడ్
3. నిగ్రిటో 4. ద్రవిడ

**35. నవీన రాతియుగపు మానవుని సమాధులైన సిస్తులు బయల్పడిన ప్రదేశం?**
1. మస్కి 2. తిరుత్తణి
3. తిరుపతి 4. తిరునగరి

**36. తమిళనాడులోని పయ్యంపల్లి ఏ యుగపు కాలానికి ప్రసిద్ధి?**
1. ప్రాచీన 2. మధ్య
3. నవీన 4. కంచు

**37. ఆర్యుల గురించి తెలిపే ఒకే ఒక శాసనం భోగజ్‌కాయా ఏ సంవత్సరంలో వేయడింది?**
1. క్రీ.పూ. 1400 2. క్రీ.పూ 1200
3. క్రీ.పూ. 1300 4. క్రీ.పూ. 1500

**38. భారతదేశ జాతుల వరుసక్రమం ఇలా ఉంది?**
1. నిగ్రిటో-ఆస్ట్రిక్-హెమెటిక్-నార్డిక్-ద్రవిడ
2. నిగ్రిటో-హెమోటిక్-ఆస్ట్రిక్-ద్రవిడ-నార్డిక్
3. నార్డిక్-ఆస్ట్రిక్-ద్రవిడ-హెమెటిక్-నిగ్రిటో
4. నార్థిక్-ద్రవిడ-ఆస్ట్రిక్-హెమోటక్-నిగ్రిటో

**39. ఈ క్రింది నదులలో వేదయుగపు కాలంలో ఏ నదిని 'వాణిజ్యనది'గా పిలిచారు?**
1. రావి-సట్లేజ్ 2. చీనాబ్-బియాస్
3. గోమల్-గంగా 4. కుబ్ర-ఖూబా

**40. ఆర్యుల కాలం నాటి మట్టిపాత్రలు ఏ రంగుతో కూడి ఉన్నాయి?**
1. నలుపు-తెలుపు 2. కాషాయం
3. ఎరుపు-తెలుపు 4. ఇవేవీకావు


**41. రుగ్వేదంలోని పది మండలాలలో లేని మండలము ఏది?**
1. అత్రిమండలము 2. వామదేవ మండలము
3. కాణ్వమండలము 4. నారాయణ మండలము

**42. వేదకాలం నాటి మరీచి కి సంబంధం ఉన్న విషయం?**
1. జ్యోతిష్యం 2. చందస్సు
3. నిరుక్త 4. వ్యాకరణ

**జవాబులు:**
1)3, 2)4, 3)3, 4)3, 5)3, 6)3, 7)4, 8)4, 9)2, 10)2, 11)3, 12)3, 13)2, 14)1, 15)3, 16)1, 17)3, 18)3, 19)2, 20)4, 21)3, 22)4, 23)1, 24)4, 25)3, 26)1, 27)2, 28)3, 29)2, 30)1, 31)3, 32)1, 33)2, 34)4, 35)1, 36)1, 37)1, 38)2, 39)3, 40)2, 41)4, 42)1



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238




# భారతరాజ్యాంగ ప్రవేశిక
# భారత రాజ్యాంగం - ఆధారాలు

(గత సంచిక తరువాయి)

**10. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా భారత రాజ్యాంగంలో చేర్చిన పదాలు ఏవి ?**
A) సార్వభౌమ, ప్రజాస్వామ్య, గణతంత్ర
B) సామ్యవాద, లౌకిక, సమగ్రత
C) స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం
D) ప్రాథమిక హక్కులు
Ans: B

**11. ఈ క్రింది వాటిలో సరయైనవి ఏవి ?**
I. శాసన సభల సభ్యుల హక్కులు బ్రిటన్ రాజ్యాంగం ఆధారంగా.
II. రాజ్యసభకు 12 మంది సభ్యుల నియామకం ఐర్లాండ్ రాజ్యాంగం నుంచి.
III. మహాభియోగా తీర్మానం స్విట్జర్లాండ్ రాజ్యాంగం ఆధారంగా.
IV. ఏక పౌరసత్వం బ్రిటన్ రాజ్యాంగం నుంచి తీసుకున్నారు.
A) I, II, IV
B) II, III
C) I, IV
D) I, II, III
ANS : A
(III - మహాభియోగ తీర్మానం అమెరికా నుంచి గ్రహించారు )

**12. ఈ క్రింది వాటిలో సరయైనవి ఏవి ?**
I. సామాజిక న్యాయం భావన ఫ్రాన్స్ నుంచి.
II. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం భావనలు ఫ్రాన్స్ రాజ్యాంగం నుంచి.
III. ప్రాథమిక విధులు USSR నుంచి.
IV. న్యాయ సమీక్ష బ్రిటన్ రాజ్యాంగం నుంచి.
A) II, III
B) I, II, III
C) II, III, IV
D) I, IV
ANS : A
(I- సామాజిక న్యాయం భావన USSR నుంచి, న్యాయ సమీక్ష - అమెరికా నుంచి గ్రహించారు)

**13. పీఠిక,అవతారికకు మూలాధారం ఏది ?**
A) అంబేద్కర్ ముసాయిదా రాజ్యాంగం
B) క్విట్ ఇండియా ఉద్యమం
C) నెహ్రూ ఆశయాలు ,లక్ష్యాల తీర్మానం
D) సహాయ నిరాకరణ ఉద్యమం
Ans: C

**14. భారత రాజ్యంగా ప్రవేశికలో భారతదేశాన్ని ఏవిధంగా పేర్కొన్నారు ?**
A) సర్వసత్తాక, ప్రజాస్వామ్యం, గణతంత్ర రాజ్యం
B) సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యం
C) సర్వసత్తాక, సామ్యవాద, ప్రజాస్వామ్య, గణతంత్ర లౌకిక రాజ్యం
D) సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య , గణతంత్ర రాజ్యం
ANS : D

**15. "స్వేచ్ఛ -సమానత్వం - సౌభ్రాతృత్వం" అనే భావనలు భారత రాజ్యాంగ ప్రవేశికలోకి ఎక్కడి నుండి తీసుకున్నవి?**
A) అమెరికా B) ఐర్లాండ్
C) ఫ్రాన్స్ D) రష్యా
Ans: C




**16. భారత రాజ్యాంగంలోని ప్రవేశిక భావనను మౌలిక లక్షణంగా పేర్కొన్న కేసు ఏది?**
A) మేనక గాంధీ కేసు
B) గోలక్‌నాథ్ కేసు
C) కేశవానంద భారతి కేసు
D) SR బొమ్మై కేసు
Ans: D

**17. భారత రాజ్యాంగంలో రిపబ్లిక్ భావన ఎక్కడి నుండి తీసుకున్నారు?**
A) బ్రిటన్ B) ఫ్రాన్స్
C) రష్యా D) కెనడా
Ans: B

**18. "ఆదేశిక సూత్రాలు" భారత రాజ్యాంగంలో ఎక్కడి నుండి వచ్చాయి?**
A) ఐర్లాండ్ B) రష్యా
C) బ్రిటన్ D) జర్మనీ
Ans: A

**19. ఒకే పౌరసత్వం అనే భావన భారత రాజ్యాంగం ఎక్కడి నుండి తీసుకుంది?**
A) అమెరికా B) బ్రిటన్
C) కెనడా D) ఫ్రాన్స్
Ans: B

**20. "సమిష్టి బాధ్యత" అనే భావన భారత రాజ్యాంగానికి ఎక్కడి నుండి వచ్చింది?**
A) జర్మనీ B) అమెరికా
C) స్విట్జర్లాండ్ D) జపాన్
Ans: C

**21. "రాష్ట్రపతి పాలన (ఆర్టికల్ 356) దేని నుండి వచ్చింది?**
A) 1935 భారత ప్రభుత్వం చట్టం
B) బ్రిటన్ రాజ్యాంగం
C) ఫ్రాన్స్ రాజ్యాంగం
D) కెనడా రాజ్యాంగం
Ans: A

**22. ఒక ఓటు బదిలీ పద్ధతి భారత రాజ్యాంగంలో ఎక్కడి నుండి వచ్చింది?**
A) కెనడా B) ఐర్లాండ్
C) ఆస్ట్రేలియా D) అమెరికా
Ans: B

**23. "స్వతంత్ర న్యాయ వ్యవస్థ" భావన ఎక్కడి నుండి స్వీకరించారు?**
A) బ్రిటన్ B) అమెరికా
C) ఐర్లాండ్ D) ఫ్రాన్స్
Ans: B

**24. "ప్రాథమిక విధులు" భావన ఎక్కడి నుండి తీసుకున్నారు?**
A) బ్రిటన్ B) అమెరికా
C) రష్యా/USSR D) జపాన్
Ans: C

**25. "ఉమ్మడి జాబితా" భావన ఎక్కడి నుండి తీసుకున్నారు?**
A) కెనడా B) ఆస్ట్రేలియా
C) బ్రిటన్ D) అమెరికా
Ans: B

**26. "న్యాయ సంరక్షణ లేకుండా హక్కులు" భావన ఎక్కడి నుండి వచ్చింది?**
A) జపాన్ B) ఐర్లాండ్
C) రష్యా D) అమెరికా
Ans: B

**27. "జీవించే హక్కు (21వ నిబంధన)" భావన ఎక్కడి నుండి తీసుకున్నారు?**
A) బ్రిటన్ B) జపాన్
C) ఫ్రాన్స్ D) జర్మనీ
Ans: B

**28. "రాజ్యాంగ సవరణ పద్ధతి (ఆర్టికల్ 368)" భావన ఎక్కడి నుండి వచ్చింది?**
A) కెనడా B) దక్షిణాఫ్రికా
C) ఫ్రాన్స్ D) అమెరికా
Ans: B

**29. "రాష్ట్రపతిని తొలగించే తీర్మానం" ఎక్కడి రాజ్యాంగం నుండి తీసుకున్నారు?**
A) అమెరికా B) బ్రిటన్
C) ఐర్లాండ్ D) ఆస్ట్రేలియా
Ans: A

**30. "బలమైన కేంద్ర పాలన" భావన ఎక్కడి నుండి స్వీకరించారు?**
A) బ్రిటన్ B) కెనడా
C) అమెరికా
D) జర్మనీ
Ans: B



సత్య ఇర్గదిండ్ల
SATYA SIR APP
9177323403







**1. భూపెన్ హజారికా గారిని ఎంతగా ప్రసిద్ధి చెందిన పేరుతో పిలుస్తారు?**
ఏ) గీతాంజలి బి) సంగీత సమ్రాట్
సి) జుధా కొంతో డి) అస్సాం కోకిల

**2. భూపెన్ హజారికా ఎక్కడ పుట్టారు?**
ఏ) గౌహతి బి) శిలాంగ్
సి) తేజ్‌పూర్ డి) కోల్‌కతా

**3. భూపెన్ హజారికా ఎవరిచే బాల్యంలో గుర్తించబడ్డారు?**
ఏ) కల్పనా లాజ్మి
బి) జ్యోతిప్రసాద్ అగర్వాలా మరియు బిష్ణు ప్రసాద్ రభా
సి) హేమేంద్ర ప్రసాద్ బరూవా
డి) ప్రియంవదా పటేల్

**4. భూపెన్ హజారికా PhD ఎక్కడ చేశారు?**
ఏ) ఢిల్లీ విశ్వవిద్యాలయం
బి) మద్రాస్ విశ్వవిద్యాలయం
సి) కొలంబియా యూనివర్సిటీ, న్యూయార్క్
డి) ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ

**5. భూపెన్ హజారికా గారు ఏ విభాగంలో భారత రత్న పొందారు?**
ఏ) రాజకీయ సేవ బి) క్రీడలు
సి) సినిమా మరియు సంగీతం
డి) సైనిక సేవ

**6. భూపెన్ హజారికా గారు ఏ సంవత్సరం భారతరత్న పొందారు?**
ఏ) 2011 బి) 2012
సి) 2015 డి) 2019

**7. కల్పనా లాజ్మి దర్శకత్వంలో హజారికా సంగీతం అందించిన మొదటి సినిమా ఏది?**
ఏ) దమన బి) రుదాలి
సి) ఏక్ పల్ డి) ప్రతిధ్వని

**8. భూపెన్ హజారికా ఏ సంవత్సరంలో జాతీయ ఉత్తమ సంగీతదర్శక పురస్కారం పొందారు?**
ఏ) 1987 బి) 1975
సి) 2001 డి) 1992

**9. భారతదేశంలో అతిపెద్ద బ్రిడ్జ్ "ధోలా-సాదియా బ్రిడ్జ్"కి ఎవరి పేరు పెట్టారు?**
ఏ) మోజులీ దేవి
బి) మనోహర్ పారికర్
సి) భూపెన్ హజారికా
డి) బిష్ణుప్రసాద్ రభా

**10. భూపెన్ హజారికా ప్రధానంగా ఏ భాషలో పాటలు రచించారు మరియు పాడారు?**
ఏ) హిందీ బి) బెంగాలీ
సి) అస్సామీ డి) సంస్కృతం

**సరైన సమాధానాలు:**
1. సి) జుధా కొంతో * (*కోకిల అంటే, అక్షరాలా "అమృతంతో కూడినది")
2. సి) తేజ్‌పూర్
3. బి) జ్యోతిప్రసాద్ అగర్వాలా మరియు బిష్ణు ప్రసాద్ రభా
(ప్రముఖ అస్సామీ గీత రచయిత, నాటక రచయిత మరియు తొలి అస్సామీ చిత్రనిర్మాత జ్యోతిప్రసాద్ అగర్వాలా మరియు **ప్రఖ్యాత అస్సామీ కళాకారుడు మరియు విప్లవ కవి బిష్ణు ప్రసాద్ రభా కనుగొన్నారు.)
4. సి) కొలంబియా యూనివర్సిటీ, న్యూయార్క్
5. సి) సినిమా మరియు సంగీతం
6. డి) 2019
7. సి) ఏక్ పల్
8. బి) 1975
9. సి) భూపెన్ హజారికా
10. సి) అస్సామీ



మండా వెంకట అప్పారావు
హైదరాబాద్

# ఏకాగ్రత

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

# వలస (మైగ్రేషన్)

- వలస అనేది అన్నింటి కంటే మొదటి సాధారణ మానవ కార్యకలాపం. ఆ తరువాత జంతువులు, పక్షుల కార్యకలాపంగా సూచించవచ్చు.
- వలస అనేది సాధారణంగా ఒక దేశం, ఒకరాష్ట్రం, ఒక ప్రాంతం, ఒక స్థలం నుండి మరొక దేశం, రాష్ట్రం, ప్రాంతం, స్థలానికి మారే ప్రక్రియ.
- వలస అనేది సాధారణంగా మానవులలో తమ జీవనోపాధి కోసం జరిగే ప్రక్రియ.
- వలస అనేది సాధారణంగా జంతువులు, పక్షులలో తమ ఆహార అవసరం కోసం జరిగే ప్రక్రియ. ఈ జంతువులు, పక్షులు, చేపల వలస అనేది మారుతున్న ఋతువులు/ కాలాలు భౌగోళిక పరిస్థితులను బట్టి వలసలు ఉంటాయి.
- వలస అనేది ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయపరమైన అంశం.
- స్థూలంగా వలస అనేది మార్పిడి చర్యను సూచిస్తుంది.

**వలస అర్థం :**

- వలసను ఆంగ్లంలో మైగ్రేషన్ అంటారు.
- మైగ్రేషన్ (Migration) అనే ఆంగ్లపదం Migratum అనే లాటిన్ బాష నుండి ఉద్భవించినది. దీని అర్థం వలస.
- In search of greener pastures అనే ఆంగ్ల పదబంధం కూడా వలసను సూచించేదే.
- వలస అనేది భౌగోళికంగా గాని, రాజకీయంగా గాని నిర్ణయించిన రెండు సముదాయాల మధ్య జరిగే నివాస మార్పును సూచిస్తుంది.

**వలస - నిర్వచనాలు :**

- సాధారణంగా వలస అంటే ఒక వ్యక్తి గాని, ఒక కుటుంబం గాని ఒక దేశం, ఒక ప్రాంతం, ఒక రాష్ట్రం, ఒక జిల్లా, ఒక స్థలం నుండి మరొక దేశం, ప్రాంతం, రాష్ట్రం, జిల్లా, స్థలానికి తాత్కాలికంగా గాని శాశ్వతంగా గాని తమ నివాసాన్ని మార్చడాన్ని 'వలస' అంటారు.
- శాశ్వతమైన నివాస మార్పు కోసం జనాభా ఒక భౌగోళిక ప్రదేశం నుండి మరొక భౌగోళిక ప్రదేశానికి కనబరిచే ప్రాదేశిక మార్పునే వలస అంటారు.
- ఒక భౌగోళిక యూనిట్‌కు మరొక భౌగోళిక యూనిట్‌కు మధ్య జరిగే కదలికను వలస అని యుఎన్ఓ నిపుణులు నిర్వచించారు.
- జనాభాలో సాంస్కృతిక వ్యాపనం, సాంఘిక సమగ్రతకు తోడ్పడే సాధనమే వలస. - డోనాల్డ్ బోగ్ (1959)
- భారతదేశంలో వలస ప్రక్రియ గూర్చి విశేషంగా అధ్యయనం చేసినవారు - డోనాల్డ్ బోగ్.
- వలస అనేది వ్యక్తిగతంగా అంటే ఒంటరిగా గాని, కుటుంబంతో గాని, బంధువులతో గాని, స్నేహితులతో గాని ఆసక్తి గల వారి సమూహంతో గాని వలస పోతుంటారు.

**వలస - రకాలు :**

వలస స్థూలంగా / విస్తృతంగా రెండు రకాలు.

1. అంతర్జాతీయ వలస (ఇంటర్నేషనల్ మైగ్రేషన్)
2. అంతర్గత వలస (ఇంటర్నల్ మైగ్రేషన్)

**1. అంతర్జాతీయ వలస :** ప్రజల కదలికలు దేశ సరిహద్దులు దాటి ఉంటే దానిని అంతర్జాతీయ వలస అంటారు. నివాస మార్పు దేశం వెలుపల ఉంటే దానిని అంతర్జాతీయ వలస అంటారు. నివాస మార్పు దేశ భౌగోళిక సరిహద్దులు దాటితే దానిని అంతర్జాతీయ వలస అంటారు. ప్రజల నివాస మార్పు దేశ సరిహద్దులు దాటి మరొక దేశంలోకి గమనం చూపడాన్ని అంతర్జాతీయ వలస అంటారు.

- ప్రజల కదలిక ఆధారంగా అంతర్జాతీయ వలస రెండు రకాలుగా ఉంటాయి.
  1. దేశం విడిచి రావడం
  2. దేశం విడిచి పోవటం

**2. అంతర్గత వలస :** ప్రజల కదలికలు దేశంలోపలే ఉంటే దానిని అంతర్గత వలస అంటారు. ప్రజల నివాస మార్పు దేశం లోపలే ఉంటే దానిని అంతర్గత వలస అంటారు. నివాస మార్పు దేశ భౌగోళిక సరిహద్దు లోపల ఉంటే దానిని అంతర్గత వలస అంటారు.

- ప్రజల కదలికలు దేశం లోపల, అంటే రాష్ట్రాల మధ్య ప్రాంతాల మధ్య, జిల్లాల మధ్య ఉంటే దానిని అంతర్గత వలస అంటారు.
- ప్రజల కదలిక ఆధారంగా వలస రెండు రకాలుగా ఉంటాయి.
  1. వలస పోవటం (ఔట్-మైగ్రేషన్).
  2. వలస రావటం (ఇన్-మైగ్రేషన్).



- సముదాయం / నివాసం ఆధారంగా అంతర్గత వలస నాలుగు రకాలు.

**1. గ్రామీణం నుండి గ్రామీణం :** (రూరల్ టు రూరల్ / రూరల్ టర్న్ ఓవర్)

- ఇది పరిమాణం రీత్యా అన్నింటికంటే అధికం. దీనిలో అధికంగా పాల్గొనేది మహిళలు (వివాహం వల్ల)
  రైతులు (ఋతుపరమైన వలస (సీజనల్ మైగ్రేషన్))

**2. గ్రామీణం నుండి పట్టణానికి (రూరల్ టు అర్బన్)** దీనిని అభివృద్ధి చేసినది హారిస్ & టొడారో

- ఈ రకమైన నమూనాను హారిస్ & టొడారో నమూనా అంటారు.
- ఇది గ్రామీణ ప్రాంతాలలోని నెట్టివేసే కారకాల వల్ల పుష్ ఫాక్టర్స్, పట్టణ ప్రాంతాలలోని ఆకర్షించే కారకాల వల్ల పుల్ ఫాక్టర్స్ జరుగును.
- ఇందులో పాల్గొనేది మహిళలు తక్కువ, పురుషులు ఎక్కువ.
- గ్రామీణం నుండి గ్రామీణానికి జరిగే వలసను మహిళా వలసగా, గ్రామీణం నుండి పట్టణానికి జరిగే వలసను మానవ వలసగా పేర్కొన్నారు.
  ఇది ఆర్థికేతర వలస మరియు ఆర్థిక సంబంధవలస.

**3. పట్టణం నుండి పట్టణానికి (అర్బన్ టు అర్బన్) :**

- దీనిని స్టెప్ మైగ్రేషన్ అంటారు.
- దీనిలో సౌకర్యాలు తక్కువగా ఉన్న పట్టణం నుండి అధిక సౌకర్యాలు గల పట్టణంలోకి వలసలు జరుగును.
- ఈ వలసలో ఎక్కువగా మధ్య తరగతి ప్రజలు పాల్గొంటారు. (ఉదా. : సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్)

**4. పట్టణం నుండి గ్రామీణానికి (అర్బన్ టు రూరల్) :**

- దీనిని పుష్ బాక్ లేదా రివర్స్ మైగ్రేషన్ అంటారు. ఇది అతి తక్కువ పరిమాణాన్ని కలిగి ఉండును.

**ట్రాన్స్‌లోకేటరీ వలస :** గ్రామాల నుండి పట్టణాలకు శాశ్వతంగా వలస వెళ్తే దానిని 'ట్రాన్స్‌లోకేటరీ వలస అంటారు.

**చక్రీయ వలస (సర్క్యులేటరీ) :** తమ గ్రామ ఆధారాన్ని వదులుకోకుండా ఒకే పట్టణానికి అనేకసార్లు / వివిధ పట్టణాలకు వివిధ కాలాలలో వలస వెళ్తే దానిని 'చక్రీయ వలస' అంటారు.

**సోపాన వలస (స్టెప్ మైగ్రేషన్) :** చిన్న, చిన్న నివాస ప్రాంతాల నుండి పెద్ద పెద్ద నివాస ప్రాంతాలకు వలస వెళ్తితే దానిని సోపానవలస అంటారు.

- దూరం ఆధారంగా అంతర్గత వలసను రెండు రకాలుగా ఉంటాయి.
  1. రాష్ట్ర అంతర్గత వలస(ఇంట్రా స్టేట్ మైగ్రేషన్)
  2. దేశ అంతర్గత వలస / రాష్ట్రాల మధ్య వలస (ఇంటర్ స్టేట్ మైగ్రేషన్)

**రాష్ట్ర అంతర్గత వలస :** రాష్ట్రంలోని ఒక ప్రదేశంలోని జనాభా మరొక ప్రదేశానికి వెళ్లడం.

ఉదా. : తెలంగాణా రాష్ట్రంలోని జనాభా - ఇతర వివిధ జిల్లాలకు వలస రావడం.

**దేశ అంతర్గత వలస :** ఒక దేశంలోని జనాభా - వివిధ రాష్ట్రాలకు, జిల్లాలకు వలస వెళ్లడం.

ఉదా. : తెలంగాణ ప్రజలు - ఇతర రాష్ట్రాలకు వలస వెళ్ళడం.

- కాలం ఆధారంగా అంతర్గత వలస రెండు రకాలుగా ఉంటుంది.

**1. స్థూల వలస (గ్రాస్ మైగ్రేషన్) :** ఒక సంవత్సర కాలంలో ఒక నిర్ణీత ప్రాంతానికి వలస వచ్చిన వారిని అక్కడ నుండి మరొక స్థలానికి వలస వెళ్ళిన వారిని కలిపి మొత్తాన్ని 'స్థూల వలస' అంటారు.

**2. నికర వలస (నెట్ మైగ్రేషన్) :** ఒక సంవత్సరంలో ఒక నిర్ణీత ప్రాంతానికి వలస వచ్చిన వారినుండి అక్కడ నుండి మరొక స్థలానికి వలస వెళ్ళిన వారిని తీసివేస్తే మిగిలిన మొత్తాన్ని నికర వలస అంటారు.

**వలస ప్రవాహం (మైగ్రేషన్ స్ట్రీమ్) :** ఒక ప్రదేశం (దేశం/ప్రాంతం/రాష్ట్రం/జిల్లా/నగరం) నుండి మరొక ప్రదేశానికి తరలిపోయే ప్రజల సమూహాన్ని 'వలస ప్రవాహం' అంటారు.

**ఎమిగ్రేషన్ :** ఒక దేశాన్ని వదిలి మరొక దేశానికి వలస వెళ్ళటం.

- ఉదా. : భారత విద్యావంతులు - యు.ఎస్.ఏ., యు.కె.కు వెళ్ళడం.
- ఈ వలసలను ఎమిగ్రెంట్స్ అంటారు.

**ఇమ్మిగ్రేషన్ :** ఒక దేశం నుండి మరొక దేశంలోకి ప్రవేశించడం.

ఉదా. : విదేశీ యాత్రికులు మన దేశంలోకి రావటం. ఈ వలసలను ఇమ్మిగ్రెంట్స్ అంటారు.

**బాహ్య వలస (ఔట్ మైగ్రేషన్) :** దీని మొట్టమొదటి ఉపయోగం 1953లో ఉంది. ఒక దేశ సరిహద్దు లోపల ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి చూపే గమనం. ఉదా. : మహబూబ్‌నగర్ కార్మికుల వలస.

**అంతర వలస (ఇన్-మైగ్రేషన్) :** దీని మొట్టమొదటి ఉపయోగం 1942లో ఉంది. ఒక దేశ సరిహద్దు లోపల ఒక నిర్దిష్ట ప్రాంతంలోకి గమనం.

ఉదా. : పారిశ్రామికీకరణ అధికంగా గల ప్రదేశంలోకి ఉపాధి కోసం జరిగే గమనం.

**వివాహపు వలస (మారేజ్ మైగ్రేషన్) :**

- వివాహం ద్వారా స్త్రీలు తమ భర్త నివాస స్థలాలకు వెళ్లటం.

**స్వచ్ఛందపు వలస (వాలంటరీ మైగ్రేషన్) :**

- ఎవరి ఒత్తిడి లేకుండా, ఎవరి బలవంతం లేకుండా తమను తాము స్వచ్ఛందంగా ఇష్టపూర్వకంగా ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి, ఒక జిల్లా నుండి మరొక జిల్లాకు, ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి, ఒక దేశం నుండి మరొక దేశానికి వలస పోవటం.

**నిర్బంధపు వలస (ఫోర్స్ మైగ్రేషన్) :** వలస స్వచ్ఛందంగా కాకుండా నిర్బంధంగా జరగటం.

ఉదా. : బ్రిటీష్ పాలనా కాలంలో భారతదేశంలోని నేరస్తులను అండమాన్ దీవులకు పంపేవారు.

**బలవంతపు వలస (ఇమ్పెల్డ్ (లేక) రిలక్టంట్ మైగ్రేషన్) :**

- ఒక ప్రాంతంలోని జనాభా కొన్ని ప్రతికూల పరిస్థితుల వలన వలస చూపడం.

ఉదా. : దేశ విభజన సమయంలో భారత్‌లోని ముస్లింలు పాకిస్తాన్‌లోకి, పాకిస్తాన్‌లోని హిందువులు, సిక్కులు భారత్‌లోకి ప్రవేశించడం.

- ఈ వలసలను శరణార్థులు (రిఫ్యూజీస్) అంటారు.

**దుర్భిక్ష వలస (డిస్ట్రెస్ మైగ్రేషన్) :**

- కరువులు, కాటకాలు, తుఫానులు, వరదలు, భూకంపాలు మొదలైన ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రజలు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలస వెళ్ళటాన్ని దుర్భిక్ష వలస అంటారు.

**శృంఖ వలస (చైన్ మైగ్రేషన్) :** ఒక కుటుంబం నుండి మొదట ఒక వ్యక్తి వలస వెళ్ళి స్థిరపడిన తర్వాత క్రమక్రమంగా మొత్తం కుటుంబం వెళ్ళటాన్ని 'శృంఖ వలస' అంటారు.

**మేధావులవలస (బ్రెయిన్‌డ్రెయిన్) :** ఉన్నత విద్యావంతులు, అధిక నైపుణ్యం గలవారు వెనుక బడిన /అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి అభివృద్ధి చెందిన దేశాలకు తరలిపోవటాన్ని 'మేధావుల వలస' అంటారు. ఉదా. : డాక్టర్లు, ఇంజనీర్లు.

**శరణార్థి (రిఫ్యూజీ) :** భయంతో గాని, జాతి, మతం, రాజకీయ కారణాలతో ఇతర దేశాలలో నివసిస్తున్న వ్యక్తి తమ స్వప్రాంతం నుండి మరొక ప్రాంతానికి రావడాన్ని 'శరణార్థి' అంటారు.

- మతపర పరిస్థితులు, రాజకీయ పరిస్థితుల వలన ప్రదేశ/ప్రాంత గమనాన్ని శరణార్థి అనే పదం సూచిస్తుంది.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.




# 10,277 క్లరికల్ పోస్టులు..!

**బ్యాంకులో ఉద్యోగం సాధించాలనే నిరుద్యోగులకు సువర్ణావకాశం. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (IBPS) 10 వేలకు పైగా కస్టమర్ సర్వీస్ అసోసియేట్ (క్లర్క్) పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. పెద్ద సంఖ్యలో ఖాళీలు, పారదర్శక ఎంపిక ప్రక్రియతో, భారత దేశంలో అత్యంత డిమాండ్ ఉన్న పోటీ పరీక్షలలో బ్యాంక్ క్లర్కులు ఒకటి... వీటి అర్హత, వయోపరిమితి సహా ఇతర ముఖ్యమైన వివరాలు తెలుసుకుందాం....**

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (IBPS) మరో భారీ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2025-27 సంవత్సరానికి సంబంధించి దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న కామన్ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ -కస్టమర్ సర్వీస్ అసోసియేట్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో మొత్తం 10,277 క్లర్క్ పోస్టులను భర్తీ చేయనుంది. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత పొందిన వారు ఎవరైనా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 1వ తేదీ నుంచి ఆన్‌లైన్ విధానంలో www.ibps.in లేదా ibpsonline.ibps.in ని సందర్శించడం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

**అర్హత**

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఏదైనా విభాగంలో డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే కంప్యూటర్ నాలెడ్జ్ ఉండాలి. స్థానిక భాషలో చదవడం, రాయడం తప్పనిసరిగా వచ్చి ఉండాలి.

**క్రెడిట్ హిస్టరీ అవసరం:**

అభ్యర్థులు పాల్గొనే బ్యాంకుల నిబంధనల ప్రకారం ఆమోదయోగ్యమైన క్రెడిట్ స్కోర్‌తో ఆరోగ్యకరమైన క్రెడిట్ చరిత్ర ఉండాలి. ప్రతికూల క్రెడిట్ రికార్డుల విషయంలో ఆఫర్‌ను ఉపసంహరించుకునే లేదా రద్దు చేసే హక్కు బ్యాంకులకు ఉంది.

**వయోపరిమితి**

అభ్యర్థుల వయోపరిమితి ఆగస్టు 1, 2025వ తేదీ నాటికి తప్పనిసరిగా 20 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి. అభ్యర్థి 1997 ఆగస్టు 2 కి ముందు, 2005 ఆగస్టు 1 తర్వాత జన్మించి ఉండకూడదు. ప్రభుత్వ రిజర్వేషన్ విధానం ప్రకారం గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఓబీసీ వర్గానికి 3 ఏళ్లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 5 ఏళ్లు, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు 10 ఏళ్లు చొప్పున వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఆసక్తి కలిగిన వారు ఆగస్టు 21, 2025వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**దరఖాస్తు ఫీజు**

దరఖాస్తు ఫీజు కింద ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ, ఈఎస్ఎం, డీఈఎస్ఎం అభ్యర్థులు రూ.175, ఇతర అభ్యర్థులు రూ.850 చొప్పున చెల్లించాలి. రాత పరీక్ష (ప్రిలిమినరీ, మెయిన్స్), స్థానిక భాష పరీక్ష తదితరాల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

**ఖాళీల వివరాలు**

ఈ నోటిఫికేషన్ కింద వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో మొత్తం 10,277 క్లర్క్ పోస్టులను భర్తీ చేయనుంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్‌లలో గరిష్ఠ సంఖ్యలో ఖాళీలు ఉన్నాయి.

**తెలుగు రాష్ట్రాలలో ఖాళీల వివరాలు**

- తెలంగాణలో పోస్టుల సంఖ్య: 261
- ఆంధ్రప్రదేశ్‌లో పోస్టుల సంఖ్య: 367

**ముఖ్యమైన తేదీలు ..**

- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఆగస్టు 21, 2025.
- అడ్మిట్ కార్డులు విడుదల తేదీ: 2025 సెప్టెంబర్.
- ప్రిలిమినరీ పరీక్ష తేదీ: 2025 అక్టోబర్‌లో ఉంటుంది
- మెయిన్స్ పరీక్ష: 2025 నవంబర్‌లో నిర్వహిస్తారు.
- ఫలితాలు: 2026 మార్చిలో విడుదల చేస్తారు.

**ఎంపిక ప్రక్రియ**

- IBPS క్లర్క్ రిక్రూట్‌మెంట్ 2025 ఎంపిక ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుంది. (ఆన్‌లైన్ ప్రిలిమ్స్ పరీక్ష, ఆన్‌లైన్ మెయిన్స్ పరీక్ష, ఇంటర్వ్యూ)

**ప్రాథమిక పరీక్ష విధానం**

- ప్రిలిమినరీ పరీక్షలో అభ్యర్థులు మొత్తం 60 నిమిషాల్లో 100 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి. మొత్తం మార్కులు 100. ఇందులో ఇంగ్లీష్ లాంగ్వేజ్ (30 మార్కులు) 30 ప్రశ్నలు, న్యూమరికల్ ఎబిలిటీ (35 మార్కులు) 35 ప్రశ్నలు, రీజనింగ్ ఎబిలిటీ (35 మార్కులు) నుంచి 35 ప్రశ్నలు ఉంటాయి.

**మెయిన్స్ పరీక్ష**

- మెయిన్స్ పరీక్షలో 160 నిమిషాల్లో మొత్తం 190 ప్రశ్నలు ఉంటాయి. మొత్తం మార్కులు 200. ఇందులో జనరల్/ఫైనాన్షియల్ అవేర్‌నెస్ నుంచి 50 ప్రశ్నలు (50 మార్కులు), జనరల్ ఇంగ్లీష్ నుంచి 40 ప్రశ్నలు (40 మార్కులు), రీజనింగ్ ఎబిలిటీ, కంప్యూటర్ ఆప్టిట్యూడ్ నుంచి 50 ప్రశ్నలు (60 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ నుంచి 50 ప్రశ్నలు (50 మార్కులు) ఉంటాయి. పరీక్షలో నెగటివ్ మార్కింగ్ కూడా ఉంటుంది. ప్రిలిమినరీ, మెయిన్ పరీక్షలలో ప్రతి తప్పు సమాధానానికి 0.25 మార్కులు తగ్గిస్తారు.
- ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు మాత్రమే మెయిన్ పరీక్షకు హాజరు కావచ్చు. మెయిన్స్ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా మాత్రమే తుది మెరిట్ జాబితా తయారు చేస్తారు.

**జీతం వివరాలు**

- క్లర్క్ పోస్టుకు ప్రారంభ జీతం నెలకు రూ. 24,050. దీనితో పాటు DA, HRA, ఇతర అలవెన్సులు కూడా లభిస్తాయి. స్థూల నెలవారీ జీతం పోస్టింగ్ స్థానాన్ని బట్టి 40,000 వరకు ఉంటుంది. అనుభవం, పదోన్నతిని బట్టి నెలకు 60,000 వరకూ ఉండవచ్చు.



**ఎలా దరఖాస్తు చేయాలి?**

- ముందుగా IBPS అధికారిక వెబ్‌సైట్ www.ibps.in కి వెళ్లండి.
- హెూమ్‌పేజీలో IBPS క్లర్క్ రిక్రూట్‌మెంట్ 2025' లేదా 'CRP క్లర్క్స్-XV' కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు లింక్‌ను ఓపెన్ చేసి క్లిక్ చేయండి.
- న్యూ రిజిస్ట్రేషన్ పై క్లిక్ చేసి మీ పేరు, మొబైల్ నంబర్, ఇమెయిల్ మొదలైన వాటిని పూరించండి. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత మీకు రిజిస్ట్రేషన్ నంబర్ పాస్‌వర్డ్ అందుతాయి.
- లాగిన్ అయి మీ వ్యక్తిగత వివరాలు, విద్యార్హత, చిరునామా, ఇతర అవసరమైన సమాచారాన్ని పూరించండి.
- సూచించిన ఫార్మాట్, సైజులో పాస్‌పోర్ట్ సైజు ఫోటో, సంతకం, ఎడమ బొటనవేలు ముద్ర, చేతితో రాసిన డిక్లరేషన్‌ను అప్‌లోడ్ చేయండి.
- మీ కేటగిరీ ప్రకారం ఆన్‌లైన్ మోడ్ ద్వారా దరఖాస్తు రుసుము చెల్లించండి.
- ప్రతిదీ జాగ్రత్తగా తనిఖీ చేసి ఆపై అప్లికేషన్ సబ్మిట్ చేయండి.

**ముఖ్యమైన పత్రాల జాబితా**

పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి, అభ్యర్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో కొన్ని పత్రాలను సరైన ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయాలి. ఈ పత్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవడం వల్ల దరఖాస్తు ప్రక్రియ సజావుగా మరియు దోష రహితంగా జరుగుతుంది.

- పాస్‌పోర్ట్-సైజు ఫోటో JPG, 20-50 KB
- సంతకం - JPG, 10-20 KB (పెద్ద అక్షరాలు లేవు)
- ఎడమ బొటనవేలు ముద్ర - JPG, 20-50 KB
- చేతితో రాసిన డిక్లరేషన్ - JPG, 50-100 KB
- గ్రాడ్యుయేషన్ మార్క్‌షీట్/సర్టిఫికేట్
- కులం/ఇడబ్ల్యుఎస్/పిడబ్ల్యుడి సర్టిఫికెట్ (వర్తిస్తే)
- భాషా ప్రావీణ్యత రుజువు - 10వ/12వ తరగతి మార్కుల జాబితా లేదా తత్సమానం
- చెల్లుబాటు అయ్యే ఫోటో ఐడి ప్రూఫ్ - ఆధార్, పాన్, ఓటరు ఐడి, మొదలైనవి.
- చెల్లింపు విధానం వివరాలు - డెబిట్/క్రెడిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్ లేదా UPI...

**IBPS క్లర్క్ నోటిఫికేషన్ 2025 లో ప్రవేశపెట్టబడిన మార్పులు**

ఈ సంవత్సరం క్లరికల్ పోస్టులకు అభ్యర్థుల నియామకానికి కొన్ని ముఖ్యమైన మార్పులను ప్రవేశపెట్టింది. ఇవి

- పోస్ట్ పేరు మార్చబడింది: "క్లర్క్" అనే హెూదా ఇప్పుడు అధికారికంగా కస్టమర్ సర్వీస్ అసోసియేట్‌గా పేరు మార్చబడింది.
- మొదటిసారిగా పూర్తి ఏకీకృత పే స్కేల్‌ను ప్రచురించింది.
- సవరించిన మెయిన్స్ పరీక్షా సరళి: ప్రశ్నల సంఖ్య 190 నుండి 155కి తగ్గింపు. వ్యవధి 160 నుండి 120 నిమిషాలకు తగ్గింపు.
- తప్పనిసరి స్థానిక భాషా ప్రావీణ్య పరీక్ష: దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకున్న రాష్ట్రం/కేంద్ర పాలిత ప్రాంతం యొక్క స్థానిక భాషను చదవడం, రాయడం, మాట్లాడటం మరియు అర్థం చేసుకోవడం తెలిసి ఉండాలి. స్థానిక భాషను 10వ తరగతి లేదా అంతకంటే ఎక్కువ చదివినట్లయితే మినహాయింపు ఉంటుంది.
- డిజిలాకర్ ఇంటిగ్రేషన్: అభ్యర్థులు డిజిలాకర్ ద్వారా ఆధార్ మరియు విద్యా సర్టిఫికెట్లను ఆటో-ఫెచ్ చేసుకోవచ్చు. డాక్యుమెంట్ అప్‌లోడ్ ప్రక్రియను సులభతరం చేస్తుంది మరియు వేగవంతం చేస్తుంది.
- కొత్త ఎడిట్ విండో ఫీచర్: రిజిస్ట్రేషన్ తర్వాత ప్రత్యేక ఎడిట్ విండో అందించబడుతుంది. ప్రామాణిక రిజిస్ట్రేషన్ వ్యవధికి మించి దిద్దుబాట్లను అనుమతిస్తుంది.

## Subjects- Topics

**English Language**
Reading Comprehension, Cloze Test, Fill in the Blanks, Spotting Errors, Sentence Improvement, Fillers

**Numerical Ability**
Number Series, Simplification, Approximation, Data Interpretation, Quadratic Equations, Data Sufficiency, Number System, Miscellaneous Problems

**Reasoning Ability**
Puzzles, Seating Arrangement, Syllogism, Inequality, Blood Relations, Direction Sense, Coding-Decoding, Order & Ranking

**Computer Knowledge**
Computer Basics, History & Generation, Hardware & Software, Operating System, MS Office, Shortcuts, Internet, Networking, DBMS, Security

**General Awareness**
Banking Awareness, Financial Awareness, Government Schemes, Current Affairs (last 6 months), Static GK...

## ప్రిలిమినరీ పరీక్ష (మోడ్: ఆన్‌లైన్)

మొత్తం: 100 ప్రశ్నలు, 100 మార్కులు, 60 నిమిషాలు

**విభాగాలు:**

ఇంగ్లీష్ లాంగ్వేజ్ - 30 ప్రశ్నలు, 30 మార్కులు (20 నిమిషాలు)
సంఖ్యా సామర్థ్యం - 35 ప్రశ్నలు, 35 మార్కులు (20 నిమిషాలు)
రీజనింగ్ - 35 ప్రశ్నలు, 35 మార్కులు (20 నిమిషాలు)...

## మెయిన్స్ పరీక్షా సరళి

| విభాగం | ప్రశ్నలు | మార్కులు | సమయం |
|---|---|---|---|
| సాధారణ/ఆర్థిక అవగాహన | 40 | 50 | 20 నిమిషాలు |
| జనరల్ ఇంగ్లీష్ | 40 | 40 | 35 నిమిషాలు |
| తార్కిక సామర్థ్యం | 40 | 60 | 35 నిమిషాలు |
| క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ | 35 | 50 | 30 నిమిషాలు |
| మొత్తం | 155 | 200 | 120 నిమిషాలు |

**స్థానిక భాషా ప్రావీణ్య పరీక్ష**

మెయిన్స్ పరీక్ష తర్వాత జరుగుతుంది. ఈ పరీక్ష అభ్యర్థి స్థానిక భాషను చదవడం, రాయడం, మాట్లాడటం మరియు అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పరీక్షించడానికి మాత్రమే.

## ముఖ్యమైన తేదీలు ..

- ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభ తేదీ: ఆగస్టు 1, 2025.
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఆగస్టు 21, 2025.
- ప్రీ-ఎగ్జామ్ శిక్షణ: సెప్టెంబర్ 2025
- అడ్మిట్ కార్డులు విడుదల తేదీ: 2025 సెప్టెంబర్.
- ప్రిలిమినరీ పరీక్ష తేదీ: 2025 అక్టోబర్‌లో.
- ప్రిలిమ్స్ ఫలితాలు: అక్టోబర్/నవంబర్ 2025
- మెయిన్స్ పరీక్ష: 2025 నవంబర్‌లో.
- ఫలితాలు: 2026 మార్చిలో విడుదల చేస్తారు.
- తాత్కాలిక కేటాయింపు: మార్చి 2026
- ఇతర వివరాలకు www.ibps.in లేదా ibpsonline.ibps.inని సందర్శించండి.

సూర్య



# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING ANALOGY

ANALOGY

Each of the following questions, select the related word from the given alternatives?

1. Thermometer : Temperature :: Hygrometer : ?
   a) Density b) Stress
   c) Humidity d) Pressure
   Ans. : (C) Humidity.
   Explanation : A thermometer measures temperature and a hygrometer measures humidity.
2. Lock : Key :: Crime : ?
   a) Criminal b) Conviction
   c) Investigation d) Mystery.
   Ans : (C) Investigation.
   Explanation : A key opens a lock, similarly an investigation solves a crime.
3. Radio : Listener :: Film : ?
   a) Hero b) Criticism
   c) Transmission d) Audience
   Ans. : (D) Audience
   Explanation : A listener listens to the radio, and the audience watches a film.
4. Select the related number from the given alternative numbers :
   42 : 56 :: 132 : ?
   a) 110 b) 145
   c) 156 d) 240
   Ans. : (C) 156
   Explanation : The pattern follows the formula n(n+1)
   42=6x7
   56=7x8
   132=12x11
   applying the same pattern
   13x12=156
   Therefore the correct answer is 156.
5. 8: 23 :: 48 : ?
   Select the related number from the given alternatives?
   a) 112 b) 168
   c) 138 d) 90
   Ans. : (B) 168
   Explanation :
   8x3-1=24-1=23
   48x3+24=144+24=168
6. Select the related number from the given alternatives 64 : 4 :: 2:9
   a) 81 b) 18
   c) 729 d) 144
   Ans. : (C) 729
   Explanation : 64 - $4^3$
   similarly, reverse method
   $2^3$ = 2x2x2 = 8
   $9^3$ = 9x9x9=729.
7. Select the related number from the given alternatives
   12 : 140 :: 156 : ?
   a) 1500 b) 1820



   c) 1121 d) 1250
   Ans. : (B) 1820
   Explanation :
   12 x12 - 4 = 144-4=140
   Similarly
   156 x 12-4 = 1872 - 4 = 1868
   Number not matching
   Now try to
   12 x 11 + 8 = 132 + 8 = 140
   156 x 11 +4 = 1716 + 4 = 1820
8. Select the related number from the given alternatives :
   7: 24 :: 23 : ?
   a) 23:72 b) 19:58
   c) 11:43 d) 30:100
   Ans : (A) 23 : 72
   Explanation :
   7x3+3 = 21+3 = 24
   Similarly
   23 x 3 +3 =69+3=72
9. Select the related number from the given alternatives :
   6:10 :: 9 : ?
   a) 8 b) 6 c) 16 d) 10
   a) 18 b) 12 c) 15 d) 10
   Ans. : (B) 12
   Explanation :
   6+4=10
   9+3=12
10) Select the related number from the given alternatives :
   13:169 :: 9:?
   a) 9:81 b) 11:111
   c) 3:6 d) 12:140
   Ans. : (A) 9:81
   Explanation :
   $13^2$=13x13=169
   $9^2$ = 9x9=81
11)Select the related number from the given alternatives :
   7:56 :: 9 : ?
   a) 90 b) 99 c) 81 d) 63
   Ans. : (A) 90
   Explanation :
   7x8 = 56
   9x10 = 90
12) Select the related number from the given alternatives :
   6:18 :: 4:?
   a) 8 b) 6 c) 16 d) 10
   Ans. : (C) 16
   Explanation :
   6x3=18
   4x4=16
13) Select the related number from the given alternatives :
   3:11 :: 7:?
   a) 29 b) 22 c) 51 d) 18
   Ans. : (A) 29
   Explanation :
   3x3+2 = 9+2=11
   7x4+1 = 28+1=29
14.Select the related number from the given alternatives :
   17 : 24 :: 153 : ?
   a) 198 b) 118
   c) 220 d) 216
   Ans. : (D) 216
   Explanation :
   17+7 = 24
   153 + 63 = 216
15.Select the related number from the given alternatives :
   32 : 66 :: 134 : ?
   a) 271 b) 268
   c) 275 d) 270
   Ans. : (D) 270
   Explanation :
   32 x 2 +2 = 64+2=66
   Similarly,
   134x2 + 2 = 268 + 2 = 270
16.Select the related number from the given alternatives :
   7 : 133 : : 9 : ?
   a) 171 b) 158
   c) 99 d) 147
   Ans. : (A) 171
   Explanation :
   $7^2$ = 7x7 = 49
   7x12 = 84
   49 + 84 = 133
   $9^2$ = 9x9=81
   9x10 = 90
   81 + 90 = 171

Dr. M.Reddi Ramu,
Professor, Viswam Engineering College (Autonomous), Madanapalli



## భారత్ ఇంగ్లండ్ టెస్టు క్రికెట్ సిరీస్ సమం

తీవ్ర ఉత్కంఠ రేపిన ఓవల్ టెస్టులో భారత క్రికెట్ జట్టు ఆరు పరుగుల తేడాతో ఇండ్లండ్‌పై విజయం సాధించింది. ఈటెస్టులో విజయం సాధించడంతో సిరీస్ 2-2 తేడాతో సమమైంది. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇరు జట్లు చెరో రెండు మ్యాచ్‌లు గెలుపొందగా, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది.

హైదరాబాదీ స్టార్ బౌలర్ సిరాజ్ భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ టెస్టులో 9 వికెట్లు తీసిన సిరాజ్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. విదేశాల్లో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-2తో వెనుకబడిన తర్వాత, మళ్లీ పుంజుకుని సిరీస్‌ను 2-2తో సమం చేయడం భారత జట్టు చరిత్రలో ఇదే మొదటిసారి.

భారత సారథి గిల్ (754 రన్స్), ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (481)కు సంయుక్తంగా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు లభించింది. ఈ సిరీస్‌లో భారత్ 3,809 పరుగులతో



రికార్డు సృష్టించగా ఇంగ్లండ్ 3,378 పరుగులు చేసింది. ఒక టెస్టు సిరీస్‌లో ఇన్ని రన్స్ నమోదవడం ఓ రికార్డు.



## 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలు

2023 సంవత్సరానికి గాను 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాల విజేతల వివరాలను ప్రకటించారు. జాతీయ ఉత్తమ చలన చిత్రంగా **12th ఫెయిల్** చిత్రానికి అవార్డ్ దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవార్డ్ ఈ సారి ఇద్దరు నటులకి దక్కింది. షారూఖ్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే( 12th ఫెయిల్) ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే ( హిందీ)లో రాణీ ముఖర్జీకి అవార్డ్ లభించింది. ఉత్తమ దర్శకత్వం లో ది కేరళ స్టోరీ (హిందీ)కు సుదీప్తో సేన్‌కు లభించింది. ఢిల్లీలో జరగబోయే అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీతలకు పురస్కారాలను అందజేయనున్నారు.

**తెలుగు సినిమాకు 7 అవార్డులు**

71వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో తెలుగు సినిమాలకు 7 అవార్డులు లభించాయి. ఉత్తమ తెలుగు చిత్రంగా బాలకృష్ణ నటించిన "భగవంత్ కేసరి" కి అవార్డు దక్కగా, హను-మాన్ మూవీకి బెస్ట్ స్టంట్ కోరియోగ్రఫీ నేషనల్ అవార్డు దక్కింది. చిత్రానికి బెస్ట్ యాక్షన్ డైరెక్టర్స్ గా నందు, పృథ్వీ పని చేశారు. ఇక బలగం సినిమాలోని "ఊరు పల్లెటూరు" పాటకు నేషనల్ అవార్డు దక్కింది. ఈ గీత రచయిత కాసర్ల శ్యామ్ అవార్డ్ అందుకోనున్నారు. ఉత్తమ్ స్క్రీన్ ప్లే బేబీ (సాయి రాజేష్ నీలం), బెస్ట్ మేల్ ప్లే బ్యాక్ సింగర్- బేబీ (పివి ఎన్‌ఎస్ రోహిత్), బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ గా సుకృతి వేణి (సుకుమార్ కుమార్తె) - గాంధీ తాత చెట్టు, ఉత్తమ చిత్రం యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్ గేమింగ్ కామిక్ - హనుమాన్ లకు లభించాయి. జాతీయ చలనచిత్ర పురస్కాలలో నాన్-ఫీచర్ విభాగం లో ఉత్తమ డాక్యుమెంటరీ గా గాడ్ వల్చర్ అండ్ హ్యూమన్ (ఇంగ్లీష్, హిందీ, తెలుగు) ఎంపికైంది.

డియస్సీ
గ్రూప్-1, గ్రూప్-2
జె.ఎల్.,

# జాగ్రఫీ



**1. భారతదేశంలో 1943-1945లలో సంభవించిన కరువు**
1. పంజాబ్ కరువు 2. గుజరాత్ కరువు
3. ఆంధ్ర కరువు 4. బెంగాల్ కరువు

**2. క్రింది వానిలో తృణ ధాన్యం**
1. గోధుమ 2. వరి
3. సజ్జ 4. మొక్కజొన్న

**3. ఈ క్రింది వానిలో పోషక ధాన్యం**
1. జొన్న 2. రాగి
3. సజ్జ 4. పైవన్నీ

**4. ఈ క్రింది వానిలో వాణిజ్య పంట**
1. జొన్న 2. వరి
3. గోధుమ 4. పత్తి

**5. భారతదేశంలో సగటున ప్రతి వ్యక్తి రోజుకు తీసుకోవలసిన కూరగాయలు, పళ్ళు, పరిమాణం వరుసగా**
1. 500 గ్రా, 200 గ్రా
2. 400 గ్రా, 200 గ్రా
3. 300 గ్రా, 100 గ్రా
4. 100 గ్రా, 100 గ్రా

**6. తలసరి ఆహారధాన్యాల లభ్యత అధికంగా ఉన్న దేశం**
1. యూరప్ దేశాలు 2. అమెరికా
3. చైనా 4. భారతదేశం

**7. గ్రామీణ ప్రాంతంలోని వారు రోజుకు కనీసం ఎన్ని కాలరీల శక్తినిచ్చే ఆహారం తీసుకోవాలి.**
1. 2100 2. 2200
3. 2300 4. 2400

**8. భారతదేశంలో కాలరీల వినియోగం 1983లో పోలిస్తే 2004 నాటికి**
1. పెరిగింది 2. తగ్గింది
3. మార్పులేదు 4. చెప్పలేం

**9. అఖిల భారతస్థాయిలో ప్రజల మొత్తం బియ్యం వినియోగంలో ఎంత శాతం చౌకధరల దుకాణాల నుండి పొందుతున్నారు?**
1. 20 2. 29 3. 39 4. 44

**10. క్రింది వానిలో ఏ రాష్ట్రంలో చౌకధరల దుకాణాల పనితీరు బాగుంది?**
1. తమిళనాడు 2. బీహార్
3. పంజాబ్ 4. అస్సాం

**11. రైతులకు కనీస మద్ధతు ధరలు ప్రకటించునది**
1. వ్యాపారులు 2. కర్మాగారాలు
3. ప్రభుత్వం 4. ఎగుమతి సంస్థలు

**12. ఆహారధాన్యాల బఫర్ స్టాక్‌లను నిల్వ చేయునది**
1. భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ)
2. భారత గిడ్డంగుల సంస్థ
3. భారత పౌర సరఫరాల సంస్థ
4. భారత ఎగుమతుల దిగుమతుల సంస్థ

**13. భారత ప్రభుత్వ ఆహార భద్రత చట్టం చేసిన సంవత్సరం**
1. 2012 2. 2013
3. 2014 4. 2011

**14. ఆహార భద్రత చట్టం ప్రకారం తక్కువ ఆదాయం గల ప్రతివ్యక్తికి సబ్సిడీ ధరకు ఎన్ని కిలోల ఆహారధాన్యాలు అందిస్తారు?**
1. 5 2. 10 3. 15 4. 20

**15. క్రింది వానిలో శక్తిని అందించునవి?**
1. విటమిన్లు 2. పిండిపదార్ధాలు
3. మాంసకృత్తులు 4. ఖనిజ లవణాలు

**16. మాంసకృత్తుల యొక్క ఉపయోగం**
1. శక్తిని ఇస్తాయి
2. శారీరక ఎదుగుదల అవసరం
3. కీలక శరీరభాగాలు పనిచేయుటకు దోహదం చేస్తాయి



## ఆహార భద్రత -ప్రజా పంపిణీ వ్యవస్థ

4. రక్తం ఏర్పడుటకు అవసరం

**17. రక్తం ఏర్పడుటకు అవసరమైన ఖనిజ లవణం**
1. జింకు 2. ఇనుము
3. రాగి 4. మాంగనీసు

**18. జాతీయ పోషకాహార సంస్థ గల ప్రదేశం**
1. హైదరాబాద్ 2. విజయవాడ
3. పూణె 4. బెంగుళూరు

**19. పిల్లలలో బరువు తక్కువగా ఉండటం అనే సమస్య ఈ రాష్ట్రంలో కనిష్టంగా ఉంది?**
1. గుజరాత్ 2. మధ్యప్రదేశ్
3. ఉత్తరప్రదేశ్ 4. కేరళ

**20. వయోజనులలో పోషకాహార స్థాయి తెలియజేయునది**
1. ఎత్తు 2. బరువు
3. బిఎమ్ఐ 4. ఎమ్.యస్.పి.

**21. బిఎమ్ఐ ఎంతకంటే ఎక్కువ సూచిస్తే పురుషులలో అధిక బరువు లేదా ఊబకాయం ఉన్నట్లు**
1. 10 2. 15
3. 20 4. 25

**22. 20 ఎకరాలకు పంట దిగుబడి 800 బస్తాలు వరి అయితే ఎకరంకు దాని ఉత్పాదకం ఎంత?**
1. 80 బస్తాలు 2. 40 బస్తాలు
3. 60 బస్తాలు 4. 100 బస్తాలు

**23. క్రింది వాటిని జతపరుచుము**

| ఆహారం | లభించే పదార్థాలు |
|---|---|
| 1. పిండిపదార్థం | ఎ. గోధుమలు, బియ్యం |
| 2. మాంసకృత్తులు | బి. చిక్కుళ్ళు, మాంసం |
| 3. విటమిన్లు | సి. పళ్ళు, మొలకలు |
| 4. ఖనిజ లవణాలు | డి. ఆకుకూరలు, రాగులు |

1. 1-ఎ,2-బి,3-సి,4-డి
2. 1-డి,2-సి,3-బి,4-ఎ
3. 1-బి,2-డి,3-ఎ,4-సి
4. 1-సి,2-ఎ,3-బి,4-డి

**24. బెంగాల్ కరువు ఏ సంవత్సరంలో సంభవించింది?**
1. 1940-1945 2. 1939-45
3. 1943-1945 4. 1940-44

**25. బెంగాల్ కరువు ప్రభావం ఏయే రాష్ట్రాలలో చూపించింది?**
1. నాగాలాండ్, అస్సోం, ఒడిస్సా
2. జార్ఖండ్, అస్సోం, ఒడిశా
3. మేఘాలయ, మణిపూర్, మిజోరం
4. బెంగాల్, అసోం, ఒడిశా

**26. మానవాభివృద్ధి నివేదికలను ప్రతి సంవత్సరం రూపొందించునది?**
1. ప్రపంచ వాణిజ్య సంస్థ
2. ప్రపంచ బ్యాంక్ 3. యుఎన్‌డిపి
4. ప్రపంచ ఆరోగ్యసంస్థ

**27. ఆహారభద్రతకు తోడ్పడే అంశాలు**
ఎ. అంగన్‌వాడి కేంద్రాలు
బి. మధ్యాహ్న భోజన పథకం
సి. ప్రజా పంపిణీ వ్యవస్థ
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ మరియు సి 4. ఎ,బి మరియు సి

**28. తృణ ధాన్యం కానిది ఏది?**
1. వరి 2. జొన్న
3. రాగి 4. సజ్జ

**29. తక్కువ బరువు కల్గిన పిల్లలు, తక్కువగా ఉండే రాష్ట్రం**
1. గుజరాత్ 2. కేరళ
3. మధ్యప్రదేశ్ 4. ఉత్తరప్రదేశ్

**30. సంవత్సరంలో లభ్యతలో ఉన్న ఆహారధాన్యాలు పెరుగుదలకు తోడ్పడే అంశం?**
ఎ. ఆహారధాన్యాల ఉత్పత్తిలో పెరుగుదల
బి. నికర దిగుమతులు పెరగటం
సి. సంవత్సరం ముగిసే నాటికి ఉన్న నిల్వలలో పెరుగుదల
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ మరియు సి 4. ఎ,బి మరియు సి

**31. మధ్యాహ్న భోజన పథకం వండుటకు వీరికి ప్రాధాన్యం ఇవ్వాలని న్యాయస్థానం పేర్కొంది?**
ఎ. దళితులకు బి. విధవలకు
సి. ఏ ఆధారం లేని మహిళలకు
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ మరియు సి 4. ఎ,బి మరియు సి

**32. పట్టణ ప్రాంతాల వారు రోజుకు కనీసం ఎన్ని కాలరీల శక్తినిచ్చే ఆహారం తీసుకోవాలి?**
1. 2100 2. 2200
3. 2300 4. 2400

**33. వయోజనులైన స్త్రీ పురుషులలో పోషకాహార స్థాయి సూచీ**
1. హెచ్‌డిఐ 2. బిఎమ్ఐ
3. డబ్ల్యుటిఓ 4. ఐఎమ్ఎఫ్

**34. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన(ఎ) - నిల్వ చేసే ఆహారధాన్యాలను 'బఫర్ నిల్వలు' అంటారు.
కారణం (ఆర్) -కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎఫ్‌సిఐ వంటి సంస్థల ద్వారా ఆహారధాన్యాలను కొనుగోలు చేస్తాయి.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**35. జాతీయ పోషకాహార సంస్థ ప్రకారం1-5 సం.ల వయస్సు ఉన్న 7000 మంది పిల్లల్లో ఎంతశాతం బరువు తక్కువగా ఉన్నారు?**
1. 35% 2. 40% 3. 45% 4. 55%

**36. క్రింది వాటిని పరిశీలింపుము.**
ప్రతిపాదన (ఎ) - అంత్యోదయ కార్డు ఉన్నవారికి ప్రతి కుటుంబానికి నెలకు 35 కిలోల ఆహారధాన్యాలను ఇస్తుంది.
కారణం (ఆర్) - దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న వారికి అంత్యోదయ కార్డు ఇస్తారు.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు కాని (ఆర్) నిజమైనది.

**37. ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి తోడ్పడే అంశాలు ఏవి?**
ఎ. నీటి పారుదల వనరులు
బి. ఎరువులు
సి. మేలు రకమైన విత్తనాలు
డి. ఆధునిక యంత్రాలు ఉపయోగించడం.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**జవాబులు :**
1)4, 2)3, 3)4, 4)4, 5)3, 6)2, 7)4, 8)2, 9)3, 10)1, 11)3, 12)1, 13)2, 14)1, 15)2, 16)2, 17)2, 18)1, 19)4, 20)3, 21)4, 22)2, 23)1, 24)3, 25)4, 26)3, 27)4, 28)1, 29)2, 30)4, 31)4, 32)1, 33)2, 34)1, 35)3, 36)1, 37)4.




పాదం సుధాకర్
ఫ్యాకల్టీ
9849972622



## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**జులై 28 - ఆగస్టు 3**

- అమెరికాలో కొత్తగా 8 ఇండియా కాన్సులర్ అప్లికేషన్ సెంటర్ల(ఐసీఏసీ)ను భారత్ తెరిచింది. డాలస్, బోస్టన్, కొలంబస్, డెట్రాయిట్, ఎడిసన్, ఒర్లాండో, రాలీ, శాన్‌జోసలలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలను అమెరికాలోని భారత రాయబారి వినయ్ క్వాత్రా వర్చువల్‌గా ప్రారంభించారు.
- బ్రిటన్‌లో స్థిరపడ్డ ప్రముఖ భారతీయ ఆర్థిక శాస్త్రవేత్త మేఘ్‌నాథ్ దేశాయ్ (85) కన్నుమూశారు
- పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించేందుకు తాము సిద్ధమేనని కెనడా ప్రధాని కార్నీ ప్రకటించారు.
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 25 శాతం సుంకాన్ని ప్రకటించారు. ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు.
- భారత్ వస్తువులపై 25శాతం సుంకాలు వేసిన అమెరికా నుంచి ఎఫ్-35 స్టెల్త్ ఫైటర్ జెట్లు కొనుగోలు చేయకూడదని భారత్ భావిస్తోంది.
- పదహారేండ్లలోపు పిల్లలు యూట్యూబ్ వినియోగించడంపై ఆస్ట్రేలియా ప్రభుత్వం నిషేధం విధించింది. టినేజర్ల మెంటల్ హెల్త్‌పై సోషియల్ మీడియా ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని ఆస్ట్రేలియా ప్రభుత్వం ఈ సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది.
- థాయ్‌లాండ్, కాంబోడియా కాల్పుల విరమణకు అంగీకరించాయి. మలేషియా మధ్యవర్తిత్వంలో ఈ కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది.
- ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్ మార్కోస్ జూనియర్ (Ferdinand R Marcos Jr) ఆగస్టు 4 నుంచి 8 వరకు భారత్‌లో పర్యటించనున్నారు.
- పాకిస్థాన్‌తో చమురు నిల్వలపై వాణిజ్య ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.
- ఫిడే ఉమెన్స్ చెస్ వరల్డ్ కప్ విజేతగా నిలిచి, ప్రతిష్టాత్మక గ్రాండ్ మాస్టర్ టైటిల్ సాధించిన తొలి భారతీయురాలగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచారు.
- ప్రపంచంలో జనాభా పరంగా రెండో స్థానంలో ఉన్న చైనా జనాభాను మరింత పెంచడానికి కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. పిల్లల సంరక్షణ కోసం తల్లిదండ్రుల ఖాతాలలోకి ఒక్కో బిడ్డకు ఏడాదికి 500 డాలర్ల (సుమారు రూ.43వేలు) నగదు బదిలీ చేయాలని నిర్ణయించింది.

## రాష్ట్రీయం

**జులై 28 - ఆగస్టు 3**

- 2023 సంవత్సరానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులలో ఉత్తమ తెలుగు చిత్రంగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరీ నిలిచింది. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో హన్‌మాన్ చిత్రం, ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ (బలగం) అవార్డును సొంతం చేసుకున్నారు.
- వచ్చే రెండేళ్ల వ్యవధిలో ఆంధ్రప్రదేశ్‌కు లక్ష కోట్ల రూపాయల విలువైన రహదారి ప్రాజెక్టులను మంజూరు చేస్తామని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్‌గడ్కరీ ప్రకటించారు.
- 'అన్నదాత సుఖీభవ' పథకం కింద కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్‌తో ఇచ్చే రూ.6 వేలకు రాష్ట్రప్రభుత్వం రూ.14 వేలు కలిపి ఏటా రూ.20 వేల నగదును జమ చేస్తుందని ఏపీ సీఎం అన్నారు.
- భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ-ఆఫీసు విధానం అమలు ప్రారంభమైంది.
- ప్రముఖ సాహిత్య విమర్శకుడు, కవి, ద్రవిడ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య గంగిశెట్టి లక్ష్మీనారాయణ(78) కన్నుమూశారు.

## జాతీయం


**జులై 28 - ఆగస్టు 3**

- భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తూ ట్రంప్ చేసిన 'డెడ్ ఎకానమీ' వ్యాఖ్యలతోపాటు ఆపరేషన్ సిందూర్, మహాదేవ్‌లపై విపక్షాల విమర్శలను మోదీ తిప్పికొట్టారు. "ప్రపంచ పరిస్థితులు అస్థిరంగా ఉన్నాయి. ప్రతి దేశం తన సొంత ప్రయోజనాలనే చూసుకుంటోంది. మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తున్న వేళ మన ఆర్థిక ప్రయోజనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. దేశంకోసం ఏది ఉత్తమమో దాన్నంతా ప్రభుత్వం చేస్తోంది." అని అన్నారు. 'మేక్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రజలను ఆయన కోరారు.
- ప్రధాని దేవెగౌడ మనవడు, జేడీఎస్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు(34) బెంగళూరులోని ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది.
- పీఎం కిసాన్ యోజన కింద దేశవ్యాప్తంగా ఉన్న 9.70 కోట్లమంది రైతుల ఖాతాల్లో రూ.20,500 కోట్ల నిధులను ప్రధాని మోదీ జమ చేశారు. ఇది 20వ విడత సాయం. పీఎం కిసాన్ పథకాన్ని ఫిబ్రవరి 2019లో మోదీ ప్రారంభించారు. ఇప్పటివరకు అన్నదాతల ఖాతాల్లో 3.90 లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వం జమ చేసింది.



- మాలేగావ్ పేలుళ్ల కేసులో ముంబై ప్రత్యేక కోర్టు ప్రజ్ఞా ఠాగూర్, లెఫ్టినెంట్ కల్నర్ ప్రశాంత్ శ్రీకాంత్ పురోహిత్, మరో ఐదుగురిని నిర్దోషులుగా ప్రకటించింది.
- 2023 సంవత్సరానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను ప్రకటించారు. జాతీయ ఉత్తమ చిత్రంగా 12th ఫెయిల్‌కు అవార్డు దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవార్డుకు షారుక్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే(12thఫెయిల్) ఎంపికయ్యారు.
- ప్రపంచంలో ఇంతకుముందెన్నడూ లేని ప్రత్యేక బ్లడ్ గ్రూప్‌ను కర్ణాటకకు చెందిన ఓ మహిళలో గుర్తించారు. ఈ గ్రూప్‌నకు శాస్త్రవేత్తలు సీఆర్ఐబీ (క్రిబ్) అని నామకరణం చేశారు.
- బ్రిటిష్ పాలనలో భారత్ నుంచి తరలిపోయిన బుద్ధుడి పవిత్ర అవశేషాలను 127 ఏళ్ల తర్వాత తిరిగి స్వదేశానికి తీసుకొచ్చారు.
- పహల్గామ్, బైసరన్ లోయలో అమాయకులైన పర్యాటకులను కాల్చి చంపిన టెర్రరిస్టులను హిర్వాన్-లిద్వాన్ ప్రాంతంలో జరిగిన ఆపరేషన్ మహదేవ్ ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాలు కాల్చి చంపాయి.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, నాసా కలిసి ప్రయోగించిన నైసార్ ఉపగ్రహాన్ని జీఎస్ఎల్‌వీ-ఎఫ్16 వాహక నౌక నింగిలోకి మోసుకెళ్లింది. ఇప్పటివరకు ప్రపంచ దేశాలు ప్రయోగించిన వాటిలో ఇదే అత్యంత ఖరీదైన ఉపగ్రహం.
- వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకెళ్లే లక్ష్యంతో ఇస్రో చేపట్టిన ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్‌లో భాగంగా ఈ ఏడాది డిసెంబరులో ముందుగా 'వ్యోమమిత్ర' అనే రోబోను అంతరిక్షంలోకి పంపుతామని ఇస్రో చైర్మన్ నారాయణన్ తెలిపారు.
- సంప్రదాయ వార్‌హెడ్‌లను మోసుకెళ్లే సామర్థ్యం కలిగిన స్వల్పశ్రేణి మిస్సైల్ ప్రళయ్ క్షిపణి పరీక్షలను ఒడిసా తీరంలోని ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపంలో విజయవంతంగా నిర్వహించారు. ఉపరితలం నుంచి ఉపరితలంపై ఉన్న లక్ష్యాలను ఛేదించగల ఈ క్షిపణి 500 నుంచి 1000 కిలోల వార్‌హెడ్‌లను మోసుకెళ్లగలదు. 150- 500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు.









# విద్య, ఉద్యోగ సమాచారం




### ఏపీ కానిస్టేబుల్ తుది ఫలితాలు

ఏపీ పోలీస్ శాఖకు సంబంధించిన కానిస్టేబుల్ పోస్టుల తుది ఫలితాలు విడుదలయ్యాయి. మంగళగిరి లోని డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఫలితాలను విడుదల చేశారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్ ద్వారా పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ https://slprb.ap.gov.in లో ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

మొత్తం ఖాళీ పోస్టులు: 6,100
దరఖాస్తు చేసిన అభ్యర్థుల సంఖ్య: 5.3 లక్షలు
పరీక్షకు హాజరైన వారు: 4.59 లక్షలు
ఫైనల్ రౌండ్‌కి అర్హత పొందిన అభ్యర్థులు: 33,921 మంది
ట్రైనింగ్ ప్రారంభం: సెప్టెంబర్ 2025
పూర్తి ట్రైనింగ్ గడువు: 9 నెలలు

### CAT 2025 రిజిస్ట్రేషన్

భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన మేనేజ్‌మెంట్ ప్రవేశ పరీక్ష అయిన కామన్ అడ్మిషన్ టెస్ట్ (CAT) 2025 రిజిస్ట్రేషన్ ప్రకియ ప్రారంభమయింది. CAT అనేది భారతదేశంలోని ప్రముఖ బిజినెస్ స్కూల్స్‌లో ఎంబీఏ, పిహెచ్‌డి వంటి మేనేజ్‌మెంట్ కోర్సులకు అడ్మిషన్ కోసం నిర్వహించే జాతీయస్థాయి ప్రవేశ పరీక్ష. ఈ సంవత్సరం ఈ పరీక్షను ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (IIM) కోజికోడ్ నిర్వహిస్తోంది. ఆసక్తిగల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ iimcat.ac.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**దరఖాస్తు విధానం:**

iimcat.ac.in వెబ్‌సైట్‌కి వెళ్లి సూచనలను అనుసరించి రిజిస్టర్ చేసుకోవాలి.

CAT 2025 కి దరఖాస్తు చేసుకోవడానికి, అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొన్న కనీస మార్కులతో




గ్రాడ్యుయేట్ డిగ్రీని కలిగి ఉండాలి.

- రిజిస్ట్రేషన్ ఫీజులు- SC/ST/PwD: రూ. 1,300
  అన్ని ఇతర వర్గాలు: రూ. 2,600
- పరీక్ష తేదీ: నవంబర్ 30, 2025 (ఆదివారం)
  సెషన్‌లు: ఒకే రోజులో 3 సెషన్‌లు
- అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్: నవంబర్ 5 నుండి నవంబర్ 30, 2025 వరకు
- ఫలితాల తేదీ (తాత్కాలిక): జనవరి 2026 మొదటి వారం

### విద్యార్థుకు రవాణా భత్యం

విద్యార్థుల నివాసం నుంచి కిలోమీటరు కంటే ఎక్కువ దూరంలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, మూడు కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలకు రవాణా భత్యం చెల్లిస్తారు. వీరితో పాటు సెకండరీ పాఠశాలలు 5 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉంటే రవాణా భత్యం విద్యార్థుకు చెల్లించనున్నారు. ఈ మేరకు విద్యార్థులకు దూరాన్ని బట్టి నెలకు రూ.600 చొప్పున ఏడాదికి రూ.6 వేల వరకు సర్కార్ చెల్లించనుంది. అయితే ఈ విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వినియోగిస్తూ ఉంటేనే రవాణా భత్యం అందుతుంది. రవాణా భత్యాన్ని కూడా ప్రభుత్వం నేరుగా విద్యార్థుల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలోనే జమ చేయనున్నారు.

### ఎంబీబీఎస్, బీడీఎస్ యాజమాన్య కోటాలో ప్రవేశాలు ..

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు, అన్ ఎయిడెడ్, మైనారిటీ మెడికల్, డెంటల్ కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ యాజమాన్య కోటా కింద ప్రవేశాలకు ఆగస్టు 7వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని, అర్హత కలిగిన విద్యార్థులు ఆలోపు దరఖాస్తు చేసుకోవాలని కాళోజీ ఆరోగ్య వర్సిటీ స్పష్టం చేసింది. కేటగిరీ-బి, కేటగిరీ-సి (ఎన్ఆర్ఐ కోటా) కింద అర్హులైన అభ్యర్థులు ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని పేర్కొంది. ఈ ఏడాదికి ప్రైవేటు కళాశాలల్లో ఏ కేటగిరీ కన్వీనర్ కోటా కింద అభ్యర్థులు రూ.60 వేలు, కేటగిరీ-బి కింద రూ.11.55 లక్షల నుంచి రూ.13 లక్షల వరకు ఫీజు కింద చెల్లించాలని పేర్కొంది.

### ఏపీపీఎస్సీ పరీక్షలలో సంస్కరణలు

వివిధ విభాగాల్లో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఏపీపీఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై కమిషన్ నిర్వహించే ఉద్యోగాల భర్తీకి జారీ చేసే నోటిఫికేషన్‌లో ఇచ్చిన పోస్టుల సంఖ్యకు 200 రెట్లు దరఖాస్తులు దాటితేనే ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహిస్తారు. అంటే 100 పోస్టులకు ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే వచ్చే దరఖాస్తులు 200 రెట్లు దాటితే అంటే 20 వేలకు పైగా దరఖాస్తులు వస్తేనే ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు.

ప్రస్తుతం ఏపీపీఎస్సీ ఉద్యోగాల సంఖ్యతో నిమిత్తం లేకుండా దరఖాస్తులు 25 వేలు దాటితే ఆయా పోస్టులకు సంబంధించిన నియామక పరీక్షలను ప్రిలిమ్స్, మెయిన్స్ విధానంలో నిర్వహిస్తున్నారు. దీనివల్ల సమయం వృథా అవుతోందని, ఖర్చు కూడా ఎక్కువగా ఉంటోందని కమిషన్ భావిస్తోంది. అందుకే ఖాళీల సంఖ్య కంటే దరఖాస్తు చేసిన అభ్యర్థుల సంఖ్య 200 రెట్లు మించితేనే ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించాలని ఏపీపీఎస్సీ ప్రభుత్వానికి తెలిపింది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ఆమోదిస్తే ఏపీపీఎస్సీ భర్తీ చేసే ఉద్యోగాల్లో చాలా వాటికి కేవలం ఒక్క పరీక్ష మాత్రమే నిర్వహించే అవకాశం ఉంది. దీనివల్ల అభ్యర్థులకు సమయం ఆదా అవటంతో పాటు రెండు సార్లు పరీక్షలకు హాజరయ్యే బాధ తప్పుతుంది.